## ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై 40% ప్రత్యేక తగ్గింపు

హౌసింగ్‌బోర్డుకాలనీ, నవంబర్ 5: దీపావళి పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కమాన్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గల మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ వారి ఖాదీ భవన్‌లో ఖాదీ వస్త్రాల కొనుగోళ్లపై వచ్చే నెల 15 వరకు 40% ప్రత్యేక తగ్గింపు ధరకు లభిస్తాయని సంస్థ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఖాదీ భవన్ మేనేజర్ భిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ ఖాదీ వస్త్రాలను ధరించాలని, నేత కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం||లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం

200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి

50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571
91827 77194

# పోలింగ్ ఏర్పాట్లకు సమాయత్తం

- పీవోలు, ఏపీవోలకు శిక్షణ పూర్తి
- గత నెల 31, ఈ నెల 1న నిర్వహణ
- మూడు వేల పైచిలుకు అధికారుల హాజరు

కలెక్టరేట్, నవంబర్ 5 : రాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో ఈనెల 30న పోలింగ్ జరుగనుండగా, అవసరమైన ఏర్పాట్లలో ఎన్నికల యంత్రాంగం నిమగ్నమైంది. ఇప్పటికే పోలింగ్ ఆఫీసర్లు(పీవోలు), అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ల(ఏపీవోల) నియామకం పూర్తి చేసి, ఐదు రోజుల క్రితం వారికి శిక్షణ కూడా అందించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షణలో 12 మంది ట్రేనర్ల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి, పోలింగ్ నిర్వహణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. కరీంనగర్ నియోజకవర్గంలో 826 (సీజీ, ఏపీవో), మనకొండూర్‌లో 75 9, చొప్పదండిలో 772, హుజూరాబాద్‌లో 740 మందికి పోలింగ్ ప్రక్రియ వీవీపాట్ల నిర్వహణ, పోలింగ్ సందర్భంగా చేపట్టాల్సిన నియమ నిబంధనలపై శిక్షణ ఇచ్చారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు, 11.15 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిక్షణ, 2 గంటల నుంచి 1.15 వరకు ఈవీఎంల ప్రదర్శన, సాయంత్రం 4.30 గంటల వరకు పీవో, ఏపీవోలకు పరీక్ష, 5 గంటలకు పరీక్షపై సమీక్ష నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల యంత్రాంగం వెల్లడించింది. ఈ మేరకు పోలింగ్ సామగ్రి తీసుకునే విధానం, కేంద్రాలకు చేరడంపై కూడా సమగ్ర అవగాహన కల్పించినట్లు తెలిపింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు అవగాహన కల్పించిన వివరాలు జిల్లా ఎన్నికల యంత్రాంగం వెల్లడించింది.

### సిబ్బంది నిర్వర్తించాల్సినవి..

- ప్రతి పోలింగ్ స్టేషన్లో పీవో, ఏపీవో, ఓపీవో ముగ్గురు విధులు నిర్వర్తిస్తారు.
- పోలింగ్‌కు 24 గంటల ముందు నవంబర్ 29న ఉదయం 7 గంటల వరకు ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రానికి చేరుకుంటారు.
- ఎన్నికల సామగ్రి తీసుకుని పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయించిన వాహనంలో మాత్రమే సిబ్బంది వెళ్తారు. అదేరోజు సాయంత్రం పోలింగ్ స్టేషన్‌లో ఓటర్లకు అవసరమైన ఏర్పాట్లు చేస్తారు.
- లోపలికి, బయటకు వెళ్లు మార్గాలు చూపుతూ సైన్ బోర్డులు ఏర్పాటు చేసి, పోటీ చేస్తున్న అభ్యర్థుల గుర్తులు కలిగి ఉన్న ఫారం-7ను పీఎస్ బయట అతికిస్తారు.
- వెలుతురు ఎక్కువగా ఉండే ప్రదేశంలో వీవీ ప్యాడ్లను ఉంచకుండా చూసుకుంటారు.
- ఒక పార్టీ తరపున ఒకరిని మాత్రమే ఏజెంటుగా అనుమతిస్తారు. ఇతను సంబంధిత పోలింగ్ స్టేషన్లో ఓటరుగా నమోదై ఉండేలా చూసుకుంటారు.
- పోలింగ్ రోజు వీవీప్యాట్‌ను ట్రాన్స్‌పోర్టు మోడ్ నుంచి వర్కింగ్ మోడ్‌కు తెచ్చిన అనంతరం ఆన్ చేస్తారు. అది ఆటోమేటిక్ సెల్ఫ్ చెక్ చేసుకుని, తేదీ, సమయం చూపిస్తుంది. అలాగే పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య అందులో డిస్ప్లే అవుతుంది. ఈవీఎం సిద్ధంగా ఉన్నట్టు నిర్ధారించిన అనంతరం, సీయూ, బీయూ, వీవీప్యాట్‌కు సంబంధించి ఏడు స్లిప్పులు బయటకు వస్తాయి. వీటికి సంబంధించి సిబ్బందికి ఇప్పటికే మాక్‌పోలింగ్‌లో అధికారులు ప్రత్యక్షంగా చూపించారు.
- ఏజెంట్లు పోలింగ్ స్టేషన్‌కు ఉదయం 5.15 గంటలకు చేరుకునేలా మార్గదర్శనం చేస్తారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఏజెంటును బయటకు వెళ్లేందుకు అనుమతించరు.
- ఉదయం 5.30 గంటలకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, నోటాతో కలుపుకుని 50 ఓట్లు వేయాలి. ఏజెంట్లు సమయానికి రాని పక్షంలో 15 నిమిషాల పాటు వేచి చూసి, అప్పటికి వచ్చే పరిస్థితి కనిపించక పోవడంతో వీడియో చిత్రీకరణ పర్యవేక్షణలో మాక్ పోల్ నిర్వహిస్తారు.
- మాక్ పోల్ నిర్వహించే సమయంలో అభ్యర్థుల వారీగా వేసిన ఓట్లను గమనించి, మొత్తంగా వాటిని బ్లాక్ కవర్లో ఉంచి, దానిపై మాక్‌పోల్ స్టాంపు వేసి, సీల్ చేస్తారు.
- క్లియర్ చేసిన వీవీ ప్యాటు ఏజెంట్లకు చూపించి, సీల్ చేస్తారు. మాక్‌పోల్ పూర్తయిన అనంతరం, కంట్రోల్ యూనిట్‌లో కంట్రోల్ బోర్డు క్లియర్ చేస్తారు.
- పోలింగ్ కేంద్రంలో ఓటరు ఓటు గోప్యతను పాటించని పక్షంలో అతనిని ఓటు వేయడానికి అనుమతించరు. ఓటరు స్లిప్పు తీసుకుని, 172లో నమోదు చేసి రిమార్క్స్ కాలమ్‌లో పొందు పరిచి, పీవో సంతకం చేస్తారు.
- అంధత్వం, పార్టీ చిహ్నాలు గుర్తించలేని స్థితిలో ఉన్న ఓటర్లకు సహాయకులుగా ఒకరిని అనుమతిస్తారు. సహాయకులుగా వచ్చే వారు పద్దెనిమిదేళ్లు నిండి, ఏదైనా ఒక గుర్తింపు కార్డును వెంట తెచ్చుకునేలా పోలింగ్ కేంద్రం బయట బ్యానర్ ప్రదర్శిస్తారు. తక్కువ వయసు ఉన్న వారు ఓటు వేసేందుకు వచ్చిన సమయంలో పోలింగ్ ఏజెంట్లు చాలెంజ్ చేస్తే అనుమతిస్తారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ, విచారణ చేస్తారు.
- ఉదయం 7 గంటలకు ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ ప్రారంభిస్తారు. అంతకు ముందు ఏజెంట్ల సంతకం తప్పనిసరి తీసుకుంటారు.
- ఓటరు ఓటు వేసి, బయటకు వెళ్లే వరకు సంబంధిత పోలింగ్ అధికారులు గమనిస్తారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పీఎస్‌ల వారీగా పోలైన ఓట్ల వివరాలను సెక్టార్ ఆఫీసర్‌కు సమాచారం అందిస్తారు.
- పోలింగ్ ప్రారంభమైన తర్వాత వీవీప్యాట్ పనిచేయని పక్షంలో దానిని మాత్రమే మారుస్తారు. ఒకవేళ బీయూ, సీయూ పనిచేయని పక్షంలో పూర్తి సెట్టు మారుస్తారు. వాటిని మార్చిన మరోసారి మాక్‌పోల్ నిర్వహించి, ఒక్క ఓటు మాత్రమే వేస్తారు.
- సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ సమయం ముగిసిన తర్వాత బీయూ, సీయూ, వీవీ ప్యాట్లు వేరు చేసి స్విచ్ఆఫ్ చేస్తారు. వీవీప్యాట్ నుంచి బ్యాటరీని తొలగించి, నాట్ ట్రాన్స్ పోర్టు మోడ్‌లోకి తీసుకొస్తారు.

# బీఆర్ఎస్‌కు మద్దతుగా పని చేస్తాం

- ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

హౌసింగ్‌బోర్డుకాలనీ, నవంబర్ 5: ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేస్తామని ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థులు ఎంఐఎం సేవలను విస్తృతంగా ఆయా నియోజకవర్గాల్లో వినియోగించుకోవాలని కోరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్‌ల ఆదేశాల మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నేత, మైనార్టీ కమిషన్ మాజీ చైర్మన్ అబిద్ రసూల్‌ఖాన్ ఆదివారం నగరంలోని ఒక హోటల్‌లో గులాం అహ్మద్ హుస్సేన్‌తో భేటీ అయ్యారు. అబిద్ రసూల్ ఖాన్ కరీంనగర్‌లోని ప్రస్తుత తాజా రాజకీయ పరిస్థితులను గులాం అహ్మద్ హుస్సేన్‌ను అడిగి తెలుసుకున్నారు. పలు అంశాలపై ఇద్దరూ కూలంకషంగా చర్చించారు. ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేస్తామని గులాం అహ్మద్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థులు ఎంఐఎం సేవలను విస్తృతంగా ఆయా నియోజకవర్గాల్లో వినియోగించుకోవాలని కోరారు. కాంగ్రెస్‌కు ముస్లింల ఓట్లు పడకుండా, ప్రత్యేకమైన ప్రణాళికతో ఎంఐఎం ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయబోతున్నదని పేర్కొన్నారు. అనంతరం ఎంఐఎం పార్టీ కార్యాలయం దారు స్థలాల్లో ఆ పార్టీకి చెందిన 35 డివిజన్లల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కమిటీ సభ్యులు, క్రియాశీలక కార్యకర్తలతో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సన్నాహక ప్రత్యేక సమావేశాన్ని గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రతి డివిజన్ నుంచి ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో 150 నుంచి 200 మంది యువకులు ప్రచారంలో క్రియాశీలకంగా పనిచేయాలని సూచించారు. ఏడుగురు కార్పొరేటర్లు, ఒక కో-ఆప్షన్ సభ్యురాలు, 35 డివిజన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్రియాశీలక కార్యకర్తలు కలిసి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 95శాతం ముస్లిం ఓటింగ్‌ను బీఆర్ఎస్‌కు మద్దతుగా వేయిస్తామని వెల్లడించారు. సమావేశంలో నగర కోశాధికారి ఇబ్రహీం బియబాని, డివిజన్ల అధ్యక్షులు అంజద్ ఖాన్, సాజిద్ బాండ్, సాజిద్ మాజిద్, అబ్దుల్లా ఆసిమ్, ఫర్హాజ్, ఇస్మాయిల్, ఖదీర్, షేక్ రహీం, న్యూమాన్, వలి, ఖమర్, యాఖూబ్, షేక్ షమీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

## రూ.35 లక్షలు పట్టివేత

- ఓ జాతీయ పార్టీ అనుచరుడిగా గుర్తింపు
- బొమ్మకల్ సమీపంలో కారును సీజ్ చేసిన పోలీసులు

రాంనగర్, నవంబర్ 5: కరీంనగర్ జిల్లా కరీంనగర్ మండలం బొమ్మకల్ గుంటూరుపల్లి సమీపంలో కారులో అక్రమంగా తరలిస్తున్న రూ.35 లక్షల నగదును కరీంనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కరీంనగర్ నుంచి పెద్దపల్లి వైపు వెళ్లే షిఫ్ట్ డిజైర్ కారు( టీఎస్ 21డీ 3031)ను తనిఖీ చేశారు. సదరు కారును క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే, కారులో ఉన్న దుగ్యాల సంతోష్‌రావు అనే వ్యక్తి చెప్పే సమాధానాలు పొంతన లేకపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు కారును పూర్తి స్థాయిలో తనిఖీ చేశారు. కారులో ఎలిగేడు మండలం శివపల్లికి చెందిన పోల్సాని అనిల్‌రావు, దుగ్యాల సంతోష్‌రావు, పాలెపు సుధాకర్, పెద్దపల్లికి చెందిన ముత్యాల నరేశ్ ఉన్నారు. వీరంతా నగదును ఎవరికి అనుమానం రాకుండా కారు డోర్ల లోపల అమర్చి, నగదును తరలిస్తున్నట్లు గుర్తించారు. డోర్లలో దాచి ఉంచిన నగదును స్వాధీనం చేసుకొని, లెక్కించగా, రూ.35 లక్షలు ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. సదరు వ్యాపారి సంతోష్‌రావు ఓ జాతీయ పార్టీ అభ్యర్థికి సన్నిహితుడని పోలీసుల ప్రాథమిక విచారణలో తెలుస్తోంది. కాగా, నగదుకు సంబంధించి సంతోష్‌రావు వద్ద ఎలాంటి ఆధారాలూ లేకపోవడంతో ఎన్నికల కోసం నగదు తరలిస్తున్నారనే కోణంలో విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. తదుపరి చర్యల కోసం సీజ్ చేసిన నగదును డిపాజిట్ చేసి, పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారికి అందజేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. విచారణ పూర్తయితే.. సదరు జాతీయ పార్టీ నాయకుడి వ్యవహారం బయటకు వచ్చే అవకాశం ఉంది.

## జపాన్‌లో ప్రదర్శనకు జిల్లా విద్యార్థిని ప్రాజెక్టు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 5: 8వ జాతీయ ఇన్ స్పైర్ అవార్డుల పోటీల్లో సత్తాచాటి జిల్లా పేరును ఇప్పటికే ఇనుమడింపజేసిన అల్ఫోర్స్ విద్యాసంస్థలకు చెందిన పూర్వ విద్యార్థిని వీ శ్రీహితకు మరో అరుదైన అవకాశం లభించింది. ఈ నెల 5 నుంచి 11వ తేదీ వరకు జపాన్ రాజధాని టోక్యో వేదికగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'సకూర' కార్యక్రమంలో ఆమె పాల్గొనేందుకు కేంద్ర ప్రభుత్వ శాస్త్ర-సాంకేతిక మంత్రిత్వ శాఖ నుంచి ఆహ్వానం అందింది. శనివారం రాత్రి జపాన్ రాజధాని టోక్యోకు విద్యార్థిని బయలుదేరి వెళ్లినట్టు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమంలో చైనా, సైప్రస్, ఉజెబికిస్థాన్, తజెబికిస్థాన్, తురికెమెనిస్థాన్ లాంటి దేశాల ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొంటున్నాయన్నారు. ఈ అరుదైన అవకాశం గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థినికి దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు.